'ట్రింగ్'...! 'ట్రింగ్'...!

నీలి పరదాలు రెపరెపలాడుతున్న నాలుగో అంతస్తులోని రెండవ నెంబరు అపార్టుమెంట్‌లో ఫోన్ మ్రోగింది.

ఒక్కసారి కాదు... అదేపనిగా మ్రోగసాగింది...!

జీరో నెంబరు బల్బు సిగ్గుపడుతూ 'సారీ! ఏమనుకోకండి' అన్నట్టు నీలి రంగులో ముసిముసి నవ్వులు నవ్వుతోంది...

అదేపనిగా మ్రోగుతున్న ఫోన్... ట్రింగ్ ట్రింగ్‌లు కిరణ్మయిని తట్టి లేపాయి.

ముందు బద్ధకంగా కదిలింది ఆమె...

ఫ్యాషన్ పేర్న ఏవేవో రంగులు అద్దుకున్న ఆమె ఒత్తయిన జుత్తు మొహం మీద అల్లరి చిల్లరిగా ఆడుకుంటోంది..

బద్ధకంగా ఆమె తెల్లటి చెయ్యికాస్త దూరంగా వున్న ఫోన్‌కేసి కది



# కేషాంచిత్ విషయే...!

## డా॥ జె.పివైద్య

లింది...! రాత్రి తాగి పడేసిన సిగరెట్టు పీకలున్న పాలరాతి యాష్ట్రే చేయి తగిలి కిందపడింది.

కాని, క్రింద ఇంత లావున్న కార్పెట్ దాన్ని ఆత్మహత్య చేసుకోనీయకుండా నవ్వి అందుకుంది. యాష్ట్రే బద్దలవ్వలేదు కాని, దాని మనసు ఆ గదిలో జరిగే యాక్షన్‌లకు ఎప్పుడో ఆత్మహత్య చేసుకున్నది.

ఎర్రటి రక్తం రంగు తాపడం చేసిన గోళ్ళు టీపాయ్ మీద కదిలి ఫోన్ రిసీవర్‌ను చుట్టుకున్నాయి.

'హ...హలో..!'' నిద్ర మత్తులో పలికింది కిరణ్మయి గొంతు...

''.....'' అవతల నుంచి చప్పుడు లేదు.

''హలో...!'' ఈసారి కాస్త గట్టిగా, అశాంతంగా పలికింది ఆమె గొంతు... ఎంత అరచినట్టు మాట్లాడినా ఆమె గొంతులో కోపం విన్పించదు. 'కోయిలలు కూసినట్టే వుంటుందా గొంతు' అని ఆమెను ఎరిగినవాళ్ళు అంటారు.

చాలామందికి ఆమె తెలుసు. లేదా చాలామందికి ఆమె గురించి తెలుసుకోవాలనీ - ఆమె మాకూ తెలుసు అని చెప్పుకోవాలని వుంటుందన్న విషయం ఆమెకూ తెలుసు.

వయస్సు నలభై దగ్గర తారట్లాడుతున్నా - ఆమె శరీరం 27-28 దగ్గర, గొంతైతే మరీ 20 దగ్గరే ఫుల్‌స్టాప్ పెట్టినట్టు ఆగిపోయింది. కాని, ఆమె నవ్వులు రసికత జల్లులు కురిపించడం ఆగలేదు.

అప్పుడప్పుడు ఆ సోయగాల నవ్వులు చందనా అపార్ట్‌మెంట్‌లోని ఐదవ అంతస్తులో సోలిపోతాయి.

సిటీ పొలిమేరల్లో... ద్రాక్షతోటల్లోని ఫార్మ్‌హౌజ్‌లోనూ మధుర గీతాలై అలరిస్తాయి.

అప్పుడప్పుడు ఏ ఫైవ్‌స్టార్ హోటల్లోని లాబీలోనో తళుక్కున మెరిసిపోయి, చూపరులకు చిన్న హార్ట్ అటాక్‌ను అందిస్తాయి. గుండెనొప్పి బాబూ...! అని వాళ్ళు ఏ కార్పొరేట్ ఆస్పత్రులకో పరుగెత్తరు... తెలివిగా ఆమె ఫోన్ నెంబరును కనుక్కుంటారు.

అదంతా చాలా ఖరీదైన వ్యవహారం లెండి.

మనం అంత ఖరీదైన వాళ్లం కాదు కాబట్టి... హాయిగా ఇప్పుడు ఫోన్ మోగిన అపార్ట్‌మెంట్‌లోకి తొంగి చూద్దాం రండి...

''యస్... హలో...! ఎవరూ?'' అంది ఆమె కొంచెం కోపంగా..! రాత్రి రెండున్నరకు ముక్కూ మొహం తెలియని వాళ్ళకు 'జస్ట్ ఫర్ టైంపాస్' అని ఫోన్ చేసి చూడండి... ఏం జరుగుతుంది..?

'ఎవరయ్యా? బ్లడీఫెల్లో...! ఇంత రాత్రి ఫోన్ ఏమిటీ? ఛల్... ఫోన్ పెట్టేయ్..! ఈడియట్' కన్నా దారుణంగా ప్రింట్‌లో చూడలేని... కాని, అప్పుడప్పుడు ఫర్వాలేదోయ్.. మనం పలకలేం కానీ, వింటే.. వార్నీ! ఇలా కూడా మాట్లాడేవాళ్ళుంటారా! అనేట్టు ఫీలయ్యేవాళ్ళూ వున్నారు, మన పవిత్రదేశంలో...! అవును..! కానీ, మనం అనవసరంగా సైడ్‌ట్రాక్‌లో వెళ్ళిపోతున్నాం... రండి... చడీ చప్పుడు చేయకుండా అపార్ట్‌మెంట్‌లోకి తొంగి చూద్దాం.

''హలో...! మే ఐ నో హూ ఈజ్ స్పీకింగ్' అందామె ఒళ్ళు మండిపోయి. అంత రాత్రివేళ ఫోన్ చేసి నిద్ర పాడుచేసినందుకు ఛెడాల్ – ఫెడాల్మని తిట్టాలని ఆమెకూ అన్పించింది...

అయినా, గాలీబ్ గారన్నారుగా అప్పుడెప్పుడో...

'ఎంత తీపి పెదవులే ఇంతి నీవి...?
తిట్టుచున్నను తీపి కురియు...'

విసుగ్గా ఆమె ఫోన్ పెట్టేసింది.

నిద్రపట్టక లేచి ఆమె కిటికీ దగ్గరికెళ్ళి తెరలు పక్కకు జరిపింది. చీకటి నీలినీడలు నగరాన్ని ఇంకా గాఢంగా కౌగిలించే వున్నాయి. ఎన్ని జీవితాలో? ఎన్ని కథలో...?

చీకటి నీలినీడల జీవితాలూ.. పరదాలూ... అని ఆలోచించేవరకు ఆమెకు లేని అలసట చుట్టుకున్నది.

స్టైలుగా ఆవలించి, చెదిరిన నైట్‌గౌన్‌ను సవరించి, కాళ్ళకున్న ముఖమల్ స్లిప్పర్లను చూసి... 'ఎంత ముఖమల్ అయితేనేం... ఉన్నది కాళ్ళల్లోనే కదా?' అనుకొని ఆవిడ స్టైల్‌గా బాత్‌రూం కెళ్ళింది.

ఫోన్ మళ్ళీ మ్రోగింది... ట్రింగ్... ట్రింగ్...

మనం కథకులం.. పాఠకులం.. కాబట్టి కాసేపు వెయిట్ చేద్దాం...

మళ్ళీ మ్రోగింది ఫోన్...

నిద్రమత్తులో అందుకున్నారు ... సారథి గారు...!

గొంతులో నిద్రంతా ఫోనులో జారింది... 'హ..లో...'!

అవతల గొంతు విని ఆయన నిద్ర లేచిపోయింది.

ఎంతటి పెద్దవాళ్ళయినా వీక్‌నెస్‌లు వుంటాయి కదండీ!

'హలో... మీరు...?'

'ఆఁ...! నేను...! నేనే...'

'నేనే... అంటే... అంత మంచి గొంతుకు పేరుండాలి కదండీ...'

'ఆఁ..! ఫేమస్ రచయిత సారథి...' అహం పలికింది ఫోనులో..!

'నేను మీ అభిమానినండి... ఇంత రాత్రి ఫోన్ చేసినందుకు క్షమించండి.. తెల్లారాక ఇక్కడుండను కదా... ఇంకో గంటలో ఫ్లైటుంది. మీ రచనలన్నీ చదువుతుంటాను. మీ రచనలంటే ప్రాణం. ఇప్పుడు మీ గొంతు విన్నాను. మరి... మీరన్నా ప్రాణం...'

'హుఁ! ఇలాగే ప్రాణానికి ప్రాణమిచ్చేవాళ్ళ గురించి నేను రాసిన ఆర్టికల్...'

''... అయ్యో! అది ఎప్పుడో పోయిన వారం పబ్లిష్ అయింది...! ఫైన్ ఆర్టికల్. అయినా, ఇంగ్లీష్ కంటే నాకు తెలుగు అంటే మక్కువ ఎక్కువండి...

పరువు దూలిన నీ యనాదరణ కతన
మేటి నీ భాష పొలిమేర దాటలేదు..' అని చెప్పారెవరో.''

''... ఎవరో కాదు...! జాషువా...! తెలుగు వెలుగులో..!''

''ఓ మై గుడ్‌నెస్! వ్వాట్ ఎ మెమరీ...! నాకైతే అస్సలు జ్ఞాపకం ఉండి చావదండి...! భాషలో విప్లవం నుడికారాలు శ్రీశ్రీగారివే కదండీ... 'మన ప్రపంచానికి బాహ్యస్వరూపం భాష... భాషా విప్లవమే భావ విప్లవం' అన్నారు కదా...!''

''శ్రీశ్రీ గారు ఎవర్‌గ్రీన్ రివోల్టింగ్ కింగ్ కదా! 'మరోప్రపంచం'లో ఏమన్నారు?


దీపావళి శుభాకాంక్షలు

# HIV / ఎయిడ్స్‌కు మందు ఉందా? ఉంది....



డా॥పి.యస్.వి. సత్యనారాయణ
Expert Physician (Aids / Cancer)
Ayurveda & Homeo



మీరుగాని, మీ డాక్టర్‌తోగాని వచ్చి నిజనిర్ధారణ చేసుకుని, 15 రోజులలోనే 25 శాతం (4వ వంతు) ఖచ్చితంగా లక్షణములు తగ్గించుకుని మంచి ఆకలిని, నిద్రను పొంది, భయము, ఆందోళన, ఆవేదన తగ్గించుకుని క్రమేణా కంట్రోల్, నార్మల్, నెగెటివ్ మీకు ఏది కావాలో మీరే పొందండి.



పి.యస్.వి. క్రిష్ణ
Expert Physician

చికిత్స తర్వాత నెగెటివ్ పొందిన వారి వివరాలు

(1) ఎ.వి.కుమార్ (21సం॥లు) 2-1-99 నుండి 1-5-99 వరకు వైద్యము పొంది 6 నెలల్లో హెచ్.ఐ.వి. నుండి నెగెటివ్ వచ్చింది.
(2) కీరవాణి 1 సం॥ 6 నెలల పాప తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన ఎయిడ్స్ వ్యాధికి 10-1-99 నుండి 9-2-99 అనగా చికిత్స పొంది 11 నెలలలోపు నెగెటివ్ పొందింది.
(3) శైలజ (20 సం॥లు) 29-3-98 నుండి 28-7-99 వరకు చికిత్స పొంది 9-7-99 అనగా చికిత్స పూర్తయ్యేలోగా 19 రోజుల ముందుగా నెగెటివ్ వచ్చింది.
(4) రమణ (45సం॥లు) 28-10-98 నుండి 27-2-99 వరకు చికిత్స పొంది కేవలం 2 నెలల్లో నెగెటివ్ పొందినారు.
(5) రవళి (18 సం॥లు) 11-2-2000 నుండి 10-6-2000 వరకు చికిత్స పొందింది. 10-5-2000 అనగా 3 నెలల్లోనే నెగెటివ్ పొందింది.
(6) వెంకట్రామిరెడ్డి (21 సం॥లు) 9-5-2000 నుండి 8-9-2000 వరకు చికిత్స పొంది 9-9-2000 వరకు నెగెటివ్ ఫలితం పొందినారు. (పైన తెలిపిన వివరములతో పాటు ఇంకా మా ఆసుపత్రిలో ఎయిడ్స్ వ్యాధికి చికిత్స పొందిన 1200 మంది వివరాలు కూడా పూర్తి రుజువులతో తెలుసుకొనవచ్చును)

భారత దేశంలో అద్వితీయమైన పరిశోధనా సంస్థ / ఆసుపత్రి దశాబ్దం (1994) నుంచి 1200 మంది HIV / ఎయిడ్స్ రోగులకు విజయవంతంగా చికిత్స చేసింది.

జి.పి.ఇన్‌స్టిట్యూట్ (హాస్పిటల్) ఆఫ్ ఆల్టర్‌నేటివ్ థెరపీస్ అండ్ రీసెర్చ్ సెంటర్
వెంకటేశ్వరస్వామి గుడి వీధి, చిక్కడపల్లి, హైదరాబాద్-20. ఫోన్: 55615411, 27646916
E-mail:gphospitals@sify.com

క్యాన్సర్, హెర్పిస్, హెపటైటిస్ బి, ఆస్తమా మున్నగు ప్రాణాంతక వ్యాధులకు సంప్రదించండి.

భాష చాలా అసమగ్రమైన పనిముట్టు
ఏ ఊహనీ అది విస్పష్టంగా, అసందిగ్ధంగా తెలియజేయలేదు..''

''గ్రేట్! గ్రేట్! సింప్లీ మార్వలస్...! కానీ, నవకవిత చాలా క్లిష్టంగా వుంటుందండీ... ఒకపట్టాన అర్థమై చావదు...! ఇది నవకవిత. సూటిగా వున్ననూ అర్థం కాదు. అని ఎవరో అన్నారు.''

''సోమరాజు గారు... 'ఇది మయసభలో'' సారథి గారు నవ్వుకున్నారు.

ఇంత రాత్రిపూట ఒక అమ్మాయి..! అదీ ...! ఫ్లైట్ అందుకోవాలన్న తొందరలోనూ...! కేవలం తనను అభినందించడానికి...!

సారథి గారు చాలా ఫేమస్ కాలమిస్ట్..! ఆయన వ్రాతలూ... గీతలూ అంటే పడిచస్తారు జనం! నాలుగైదు భాషల్లో మంచి కమాండ్ వున్నందువల్ల 'అందుగలడిందులేడన్న సందేహం వలదు' అన్నట్టు తన పేర్న, కలం పేర్న ఆంధ్రదేశమంతా మారుమ్రోగిపోయారు. ఉర్దూ, హిందీలో మంచి ప్రవేశం వున్నందున - మరీ చేజిక్కని స్పెషాలిటీ అయిపోయారు. ఇంగ్లీషు ఆయన అరిచేతిలో స్టెప్‌డాన్స్ చేస్తూ వుంటుంది... తెలుగు గుండెలోనే పరుండిపోతుంది...

''హిందీ అంతగా రాదండి.. కాని ఒక షాయర్ వుంది... అదీ.. అదీ..

'తురు సే మిల్‌నా ఖుషీ కి బాత్ నహీ...
తురు సే మిల్‌కర్ ఉదాస్ రహతా హూఁ'

అబ్బ..! ఎంత బావుందంటే..''

'ఆc.. ఆc...! అదీ షాయర్ కాదండీ...! షేర్! ఉర్దూలో షాయర్ అంటే కవి... షేర్ అంటే కవిత... రెండు పంక్తులు. ఏ గజల్ అంటే గీతంలోని రెండు పంక్తులనైనా ఇండిపెండెంట్‌గా లాక్కోవచ్చు... హుc! ఉర్దూలో వందల్లో కాదు... వేలలో వున్నాయి ప్రేమ కవితలు..! షేర్‌లూ..! మీరిందాకా చెప్పింది 'సాహిర్ లుధ్యానీ' షేర్..! సాహిత్యంలోనే కాదు... సినిమాలోనూ తిరుగులేని గీతాలు ఆయన కలం నుంచి జాలువారాయి.

ఆc...! కొన్ని ముఖ్డాలు ఎందుకో మీకు చెప్పాలనిపిస్తుంది.

'మైనే చాంద్ ఔర్ సితారోc కి తమన్నా కీ థీ...'

'జిందగీ భర్ నహీ భూలేగీ వహ్ బర్సాత్ కీ రాత్...'

'జానె వో కైసె లోగ్ థే జినకే ప్యార్‌కో ప్యార్ మిలా...'

'ఏ రాత్, ఏ చాందనీ ఫిర్ కహాc...'

'కభీ ఖుదపేc... కభీ హాలాత్ పే రోనా ఆయా..'

గురుదత్‌ను, ఆయన సినిమాలనూ నేటికీ అజరామరం చేసిన ఆ కవి రచన ... 'ఏ మహలోc, ఏ తఖ్తోంc, ఏ తాజోంcకి దునియా..c''

''ఓహ్! నేనెంత కదిలిపోతున్నానో మీకెలా చెప్పనూ? ఐ లవ్ తెలుగూ లైక్ ఎనీ థింగ్.. బట్..! ఇప్పుడనిపిస్తుంది...! మీదగ్గరికొచ్చి హిందీ, ఉర్దూ నేర్చుకోవాలని

హస్కీగా వున్న గొంతు, అర్ధరాత్రి దాటాక ... కవిత్వం.. అందులోనూ ఉర్దూ, హిందీ కవిత్వం నేర్పండీ అంటే సారథి గారు ... నాలుగు పెగ్గులు ఎక్కినంత హాయిగా ఫీలయిపోతారన్నది కిరణ్మయికే తెలుసు. అందుకు, ఆయన స్వంత ఇల్లాలినీ, లంకంత కాకున్నా - చిన్న గార్డెనంత కొంపనూ వదిలేసి ఇలా అపార్టుమెంట్లు ... 'వారాలు' హరివిల్లులు చేస్తూ గడుపుతారు. మనకవ్వన్నీ నచ్చకపోవచ్చులెండి... కాని... ఇదే బెస్ట్ అనేవాళ్ళు మన పవిత్రదేశంలో చాలామంది వున్నారు. మనమేం చేయలేము కాబట్టి, మళ్ళీ, అపార్ట్‌మెంట్‌లో దూరుదాం... రండి!

''నేనుంటానండీ..! ఫ్లైట్‌కు టైమైంది... మళ్ళీ తప్పకుండా...! బై'' ఫోన్ డిస్కనెక్టయింది.

కిరణ్మయి గట్టిగా విదిలించి అడిగినప్పుడు కానీ, ఆయనకు అర్థం కాలేదు ఆ అమ్మాయి పేరూ, ఫోన్ నెంబరూ అడగలేదన్న విషయం...!

మీకూ క్యూరియాసిటీ పురుగు తొలుస్తోందా ఏమిటీ? సరే! ఇలాగే ఆ ఇంగ్లీషులో తెలుగు సాహిత్యం... తర్వాత ఉర్దూ, హిందీ సాహితీ పిపాసి 'రమ్యనిహారిక' ఆయన ఆఫీసుకూ చాలా సార్లు ఫోన్ చేసింది.

ఫోన్ పెట్టాక గానీ, ఆయనకు స్ఫురించలేదు, కిరణ్మయి అపార్ట్‌మెంట్ నెంబరూ... ఆఫీసు నెంబరూ ఆమెకు ఎలా లభ్యం అయ్యాయా అని!

ఆయన ఆరాటం, ఉత్సుకత, జిజ్ఞాస ఇలా కలగాపులగం భావాలు పుట్టుకొచ్చి ఉక్కిరిబిక్కిరి చేయసాగాయి.

కిరణ్మయికి అవి అంత నచ్చలేదు.

కొత్తొక వింత - పాతొక రోత అన్న సూక్తి మనకు జ్ఞాపకం ఉండకపోవచ్చు గానీ, సారథి గారికెందుకో మధ్యమధ్య జ్ఞాపకం రాసాగింది.

ఆఫ్టరాల్! కొంతమందికి బాసిజం నచ్చదు..!

సిగరెట్టు పొగ రింగులు రింగులుగా వదులుతూ, రింగుల్లోంచి ఏవేవో ఆలోచిస్తున్న సారథి గారి రింగులు ఫోన్ రింగ్ కావడం వల్ల ఆగిపోయాయి.

''హలో..! నేనండి..! మీ అభిమానురాలిని... ఇలా తెలుగులో అనవచ్చా?'' అప్పటికే అది ఎంతో పరిచయమైపోయిన గొంతు.

''ఓకే.. ఓకే...! అదంతా తర్వాత..! ఇన్నిసార్లు మాట్లాడాము. ఎప్పుడూ మీరు ఫ్లైట్‌కు బయలుదేరక ముందే మాట్లాడుతారు. పేరు కూడా చెప్పలేదు...! నేను పిచ్చోడిలా మీ ఫోన్ నెంబర్ కూడా నోట్ చేయలేదు...'' ఒక్క ఉదుటున మాట్లాడాక... 'మరీ! అంత తొందరపడకుండా నెమ్మదిగా ట్రాప్ చెయ్యాల్సింది' అనుకున్నారాయన.

ట్రాప్! అన్న మాట మనసులో తలచుకొని విచిత్రంగా ఫీలయ్యారు.

''....'' అవతల నుంచి ముత్యాలు నేలమీద రాలినట్టు నవ్వులు.

''నేను మిమ్మల్ని కలవాలనుకుంటున్నాను... అర్జంటుగా'' అవతల ఫోన్ కాసేపు శాంతంగా ఉండడం వల్ల సారథిగారి మనస్సులో అశాంతి రేగిపోయింది.

''ప్లీజ్! ఐ వాంట్ టు మీట్ యూ!''

''...'' మళ్ళీ ముత్యాలు నేల రాలిన నవ్వుల చప్పుడు...


''అడ్రెస్ అండ్ నేమ్...! అర్జంట్'' ... సిగరెట్టు చురక తగిలినా సహించి.. ఆయన విజయగర్వంగా ముందున్న ప్యాడ్‌పై గబగబా వ్రాసుకున్నారు.

''మిస్ వైదేహి... ఎం.ఎ, 22, కార్తిక్ అపార్ట్‌మెంట్స్, ద్వారకానగర్''.

కారు నాలుగు పెగ్గులు తాగినంత పిచ్చిగా పోసాగింది.

చౌరస్తాలు, ఫ్లైఓవర్‌లూ, ఫైలేన్స్, ఔట్ స్కర్ట్స్...!

పాష్‌గా అడుగడుక్కూ వైభవం నీరాజనాలు



పలికే ద్వారకానగర్...!

సారథి గారి మనసు ఆకాశంలో ప్రయాణం చేయసాగింది.

'ఆం...! కార్తీక్ అపార్ట్‌మెంట్స్...!' అల్లంత దూరాన వుంది.

ఎదురుగా తోటలూ...! హరితహరితంగా చెట్లూ...! మధ్యలోనే చిన్నపిల్లలాడుకునే పార్కు...! రెండో మలుపు..! ఎదురుగా ఎత్తుగా...! మెటల్ అక్షరాలు ఇంగ్లీషులో పలకరించాయి.

రోడ్డువార చెట్టు నీడలో కారు ఆపి – గేట్ దగ్గరికి నడిచారు సారథిగారు.

'కౌన్ చాహియే?' చౌకీదార్ ప్రశ్న..!

'22, వైదేహీ జీ..!' చిన్నగా నవ్వి చెప్పారు సారథిగారు.

'వైదేహీ జీ...! ఆప్ కౌన్?' చౌకీదార్ తిరుగు ప్రశ్న...!

ఒళ్ళు మండింది సారథి గారికి..! చౌకీదార్‌ల మీద ఒక వేడివేడి కాలమ్ రాసిపడెయ్యాలి అన్పించింది ఆ క్షణంలో..!

'నేనెవరైతేనేం? ఆమె నాకు తెలుసు..! వాళ్ళు ఫోన్ చేస్తేనే కదా నేనొస్తున్నదీ? క్యా చోర్ కీ తరహ్ దిఖతా హూ?' అన్నారాయన కోపంగా. అంత ఒళ్ళు మండే అవసరం లేదు... కానీ, ఆయనకు మండింది.

'దేఖియే సాహబ్! ఠీక్ సే బాత్ కీజియే...! హమ్ యహాం ఇతనే సాలోంసే కామ్ కర్ రహే హైం..! యహాం పర్ వైదేహీ జీ కోయీ నహీ హై...! ఆప్ గలత్ జగహ్ పర్ ఆయే హైం...!' అన్నాడు చౌకీదార్ మొండిగా.

మాటకు మాట...! కోపానికి ప్రతికోపం...! చిన్న గొడవ...!

కారు స్టార్ట్ చేయబోతున్న గోపాల్ గారు గొడవ గమనించి కారు దిగారు... 'క్యా బాత్ హై బహాదూర్?' అని అడిగారు.

సారథి గారు తన కార్డు చూపించి మరీ విజృంభించారు.

బహాదూర్ తన జిమ్మేదారీతో గరమ్ అయి ఎదురుతిరిగాడు. లోపలికొస్తున్న ఎర్ర ఇండికా ఆగింది... గేటు దగ్గరే, గొడవ చూసి! డా. సాంబశివరావు గారు నెమ్మదిగా దిగారు..!

గొడవ ఏమిటో తెలుసుకున్నారు..! ఆయన్ను చూసి అంతా సద్దుమణిగింది.. ఆయనకు సారథి గారి రచనలు ఎంతో పరిచయం. వ్యక్తిగతంగా పరిచయం లేదు...! పలకరింపుగా షేక్‌హ్యాండ్ చేశారు.

గొడవ సద్దుమణిగింది.

డాక్టర్ ఎస్. రావ్ గారంటే అక్కడ అందరికీ గౌరవం..! రిటైర్డ్ సివిల్ సర్జన్ గారు! సారథి గారిని చూసి నవ్వి... 'మావాళ్ళు కొంచెం స్ట్రిక్టులెండి.. ప్లీజ్... మనసు మీద తీసుకోకండి..! ఇంత దూరం వచ్చారు... ఎవరు కావాలి మీకు?' అని సున్నితంగా చౌకీదార్‌ను దువ్వి ... చనువుగా సారథి గారి చేతుల్ని చేతుల్లో తీసుకుంటూ పలికారు.

'వై.. వైదేహిగారు... 22,' ఎందుకో సారథిగారు ఇబ్బందిపడ్డారు. అది గమనించి డా. రావు గారు అడిగారు.. 'వైదేహి..? ఆమె మీకెలా పరిచయం...?' ఆయన మొహంలో రంగులు మారాయి...!

'సాహిత్యం గురించి ఫోనులో మాట్లాడారు... ఉర్దూ... హిందీ..' సారథి గారికి కొంచెం ఎబ్బెట్టుగా అన్పించింది. అయినా మొండిగా పలికేశారు.

'లిటరరీ అకౌంటెన్స్..'!

'ఎప్పుడైనా కలిసి మాట్లాడారా?'

'పెద్దాయన అధిక ప్రసంగం చేస్తున్నాడన్పించినా' నవ్వి – 'లేదండి..! ఎప్పుడూ ఫ్లైట్‌కు వెళ్ళబోతూ మాట్లాడేవారు... ఈపూటే అడ్రెసిచ్చారు.. అందుకే కలవాలని అంతదూరం నుంచి వచ్చాను' అన్నారు.

డా. రావ్ గారు కుతూహలంగా నవ్వి ..'ఫ్లైట్? ఫ్లైట్‌కు ముందు ఫోన్‌లో మాటలా? పోనీ, ఫోన్ నెంబర్ తెలుసా?' అని అడిగారు.

'రాకున్నా బావుండు' అని మనసులో అనుకుని... 'తెలియదు' అన్నట్టు అడ్డంగా తల ఊపారు.

'సరే! పదండి..! మా అపార్ట్‌మెంట్‌కెళ్ళి 'టీ' తాగుతూ మీ 'వైదేహి' గారిని వెదికే ప్రయత్నం చేద్దాం..! ఎనీ అబ్జెక్షన్?' అన్నారు... సారథిగారు


Happy Diwali

ఇంటింటా ఆనంద దీపావళి
మనసు మనసులో అనురాగరవళి

రెండు దశాబ్దాలుగా
రియల్ ఎస్టేట్ రంగంలో
అపార అనుభవంగల
ఉత్తమ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో

అంతర్జాతీయ విమానాశ్రయమునకు దగ్గరగా,
రెసిడెన్షియల్ జోన్‌లో జాతీయరహదారికి
సమీపమున అత్యంత అధునాతన పద్ధతిలో
అభివృద్ధి చేయబడుతున్న

VVR వారి ప్రెస్టీజియస్ వెంచర్

శంషాబాద్
ఎయిర్‌పోర్ట్ రెసిడెన్సి



VVR Housing Pvt Ltd
Shape of your Dreams
206, 211, 2వ ఫ్లోర్, పావని ప్రెస్టేజ్, అమీర్‌పేట,
హైదరాబాద్-16, ఫోన్ : 040-55361116

- పార్క్స్, అవెన్యూ ప్లాంటేషన్,
- టోటల్ ల్యాండ్ ఫెన్సింగ్,
- బ్లాక్ టాప్ రోడ్స్,
- ఎలక్ట్రిసిటి,
- అండర్ గ్రౌండ్ డ్రైనేజి,
- ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్,
- షాపింగ్ ఏరియా,
- ఎంట్రన్స్ సెక్యూరిటీ గేట్,
- స్పాట్ రిజిస్ట్రేషన్.


బుకింగ్స్ జరుగుచున్నవి
సభ్యులుగా చేరండి.
మీ సుందర స్వప్నం ఫలిస్తుంది.

ప్రియమైన సభ్యులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ఫీల్డ్ సిబ్బందికి
దీపావళి శుభాకాంక్షలు.



V. V. Rao
Chairman & Managing Director

Kalyani ads - 98499 83673



మనసు విప్పి నవ్వారు...

'యస్! ఎ బిట్ ఆఫ్ అబ్జెక్షన్...! డా. గారూ..! వైదేహిగారు ఈ అడ్రెస్ నాకు చెప్పారు... 22, కార్తీక్ అపార్ట్‌మెంట్స్..! ఓకే! మీ చౌకీదార్ తలతిక్క వెధవ..! అసలు వైదేహి గారే ఈ ఫ్లాట్స్‌లో లేదంటాడు వాడు..! సరే మీరు పరిచయం అయ్యారు..! ఇప్పుడు మీరు ఆమెను వెదుకుదాం అంటున్నారు...! వ్వాటీజ్ దిస్! ఆఫ్టరాల్ వైదేహీ!!! ఎ లిటరరీ జీనియస్..! ఆమెను వెదకడానికి జేమ్స్‌బాండ్ 007 కావాలన్నట్టు మాట్లాడుతున్నారు... డా. గారూ..! థ్యాంక్స్ ఫర్ యువర్ ఆఫర్ ఆఫ్ టీ..! కాని, ఐ థింక్, ఐ కెన్ లొకేట్ వైదేహి.. మీరు ... ప్లీజ్ ఏమనుకోక 22వ ఫ్లాట్ ఎటువైపో చెప్పండి.. చాలు..!' అన్నారు తీవ్రంగా.

డా. రావ్... గట్టిగా నిట్టూర్చి... 'ఓకే! మీ ఇష్టం' అన్నట్టు భుజాలెగరేసి అడుగులు ముందుకేశారు. మెల్లమెల్లగా! మెల్లమెల్లగా...!!

'19'... '20', '21', ... '22' ... 'దట్స్ ఇట్..!' ఇదే ఆ ఫ్లాట్. '22' వైదేహి గారుండే చోటు..! వైదేహీ! ది లిటరరీ జీనియస్..!' అన్నారు సారథి గారు 22 నెంబరు ఫ్లాట్ ముందు నిలబడి.... మొహమంతా నవ్వులతో వెలిగిపోతూ!

'నో! మీ లిటరరీ జీనియస్ వైదేహి గారి ఫ్లాట్ కాదు... ఇది! ... నేమ్‌ప్లేట్ చదవండి' అన్నారు డా. రావ్ మెల్లగా, ఒక్కొక్కమాట ఒత్తి పలుకుతూ! సారథి గారి మొహంలో నవ్వులారిపోయాయి. కరెంట్ షాక్ తిన్నట్టు స్థాణువులా నిలబడిపోయారు.

కళాత్మకంగా చెక్కిన నేమ్‌ప్లేట్... 'డా. సాంబశివరావ్ MD FRCP' అని ఉంది.

'ఐ యామ్ సారీ..! ఐ యామ్ సారీ...!' అంటూ కోటు జేబులోంచి తను వ్రాసుకున్న అడ్రెసు కాయితాన్నీ – 'నేమ్‌ప్లేట్'ను మార్చిమార్చి చూడసాగారు సారథి గారు.

మొహాన నెత్తురంతా ఆవిరైనట్టు పాలిపోయింది మొహం... జేబు రుమాలుతో మొహం మీద వెల్లివిరిసిన స్వేద బిందువులను అద్దుకోసాగారు.

'ఇప్పటికీ నా 'టీ' ఆఫర్ మీకోసం ఉంది...!



## నను పాలింపగ నడచీ వచ్చితిరా...

రామదాసు సినిమా పూర్తిచేయడానికి నాగయ్యగారు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. అయినా ఆ సినిమా సజావుగా పూర్తయిందంటే అందుకు ప్రధాన కారణం కొందరు మంచి మనుషుల సౌహార్ద్రత. అందులో ప్రధానంగా చెప్పవలసింది అక్కినేని నాగేశ్వరరావు, నందమూరి తారక రామారావు, శివాజీ గణేషన్, అంజలీదేవి, రేలంగి. వీళ్లంతా కానీ ప్రతిఫలం ఆశించకుండా నాగయ్య మీద వున్న గౌరవంతో ఈ సినిమాలో అతిథి తారలుగా కనిపిస్తారు. రామదాసును తానీషా చెరసాల పాలు చేసినపుడు మము బ్రోవమని చెప్పవే...అంటూ అతను సీతమ్మ తల్లిని అర్థిస్తాడు. వైకుంఠంలో లక్ష్మీదేవిగా వున్న ఆ తల్లి ఈ విన్నపానికి కరిగిపోతుంది. ఇదేనా భక్తజన పరిరక్షణ అంటూ శ్రీహరిని కోప్పడుతుంది. అప్పుడు నారాయణుడు ఇందులో తన తప్పిదమేమీ లేదని, రామదాసు క్రితం జన్మలో ఓ రామచిలుకను ఏడురోజులపాటు పంజరంలో వుంచిన పాపఫలితమే ఈ కారాగారవాసమని వివరిస్తాడు. నేటితో ఆయనకా పాపవిమోచనమయిందంటూ తాను రామునిగా మారిపోయి, ఆదిశేషుని లక్ష్మణుని రూపం దాల్చవలసిందిగా ఆదేశిస్తాడు. రామలక్ష్మణులిద్దరూ తానీషా దగ్గరకు వెళ్లి రామదాసు చెల్లించవలసిన బకాయిని తామే చెల్లిస్తారు. ఇక్కడ శ్రీహరిగా అక్కినేని, లక్ష్మీదేవిగా అంజలీదేవి, రామునిగా నందమూరి, లక్ష్మణునిగా శివాజీ గణేషన్ కనిపిస్తారు. ముఖ్యంగా శ్రీహరి రామునిగా మారిపోయే సన్నివేశంలో అక్కినేని అలా.... మాయమయిపోయి నందమూరి రావడం ప్రేక్షకులను ఆనందంతో ఉప్పొంగించేసింది. ఇక రామారావు పక్కన శివాజీగణేషన్... అదొక అరుదైన సన్నివేశం. ఈ సన్నివేశాల చిత్రీకరణ పూర్తికాగానే మేకప్ తీసేసి సెట్లో దర్శకుని కుర్చీలో కూచునివున్న నాగయ్య దగ్గరకు వెళ్లి 'అప్పా... నాన్ పోయటువరే' అంటూ శివాజీ ఆయన కాళ్లకు సాష్టాంగ దండం పెడుతుంటే అక్కడున్న వారంతా నిర్ఘాంతపోయి చూశారు. శివాజీ అప్పటికే తమిళ సినిమారంగంలో చక్రం తిప్పుతున్న స్టార్. కానీ నాగయ్య వ్యక్తిత్వానికి దాసానుదాసుడు. అందుకే ఆ సాష్టాంగం. అలాగే సినిమా మొదట్లో విద్యార్థులను భద్రాచలానికి తీసుకువచ్చి అక్కడ పండుముదుసలిగా వున్న రామదాసుచేతే ఆయన కథను వాళ్లకు వినిపించే బడిపంతులుగా రేలంగి వేశారు. అప్పటికి వీళ్లంతా చాలాచాలా బిజీ ఆర్టిస్టులు. సినిమాలో కబీరుకు ఐదారు పాటలున్నాయి. బొంబాయినుంచి ప్రత్యేకించి మద్రాసు వచ్చి పైసా పారితోషికం తీసుకోకుండా మహ్మద్ రఫీ ఆ పాటలన్నీ పాడారు. అలాగే కబీరు పద్యాలన్నీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడారు. ఇక ఆరంభంలో టైటిల్స్ పడుతున్నప్పుడు వచ్చే అదిగో భద్రాద్రి... పాట ఘంటసాల, పి.బి. శ్రీనివాస్, మల్లిక్, ఎ.పి. కోమల నాగయ్యతో కలిసి పాడారు. వాళ్లంతాకూడా డబ్బు తీసుకోలేదు. తానీషాకు రామదాసు పనుపున డబ్బు చెల్లించేందుకు రామలక్ష్మణులు వచ్చినపుడు తానీషా వారిని ఏ దేశము నుండువారు... అంటూ పద్యరూపేణా అడుగుతాడు. రామలక్ష్మణులు కూడా అలాగే సమాధానమిస్తారు. అక్కడ శాస్త్రీయ సంగీతంలో దిట్టలైన సుందరం, శీర్గాళి గోవిందరాజన్ నందమూరికీ, శివాజీకి గొంతుసాయం చేశారు. అలాగే రఘురాముని మీద తీసిన మోహనాకార రామా..., రామ పాహిమాం సీత... పాటలు శూలమంగళం సోదరీమణులు పాడారు. ఇవన్నీ సినిమాకు ఒక కొత్తదనాన్ని తెచ్చాయి. పెద్ద ఆకర్షణగా మారాయి. వీళ్లంతాకూడా తాము 'నాన్నగారు' అని పిలుచుకునే నాగయ్య మళ్లీ ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న మంచి మనసుతో ఆయనకు ఈ ఉచిత సేవ అందించారు. కానీ, వాళ్ల ఆశలు అడియాసలే అయినాయి. అప్పటికే ఎవరూ కాపాడలేనంతగా నాగయ్య అప్పుల వూబిలో కూరుకుపోయారు.

సారథి గారూ! రండి లోపలికి... రిలాక్స్..!' అని స్నేహంగా భుజం తట్టారు..!

కాలింగ్ బెల్..! లోపల రకరకాల పక్షుల గొంతులు పలికాయి. అందంగా అమర్చిన డ్రాయింగ్ రూం..! పొందిగ్గా అమర్చిన పుస్తకాల ర్యాక్స్! ఏమీ అర్థంకాని ఆబ్స్ట్రాక్ట్ పెయింటింగ్.. ఒకవైపు! మరోవైపు కళ్ళంతా పువ్వులై వర్షిస్తున్న అందమైన అమ్మాయి వాటర్ పెయింటింగ్...! దగ్గరికెళ్ళి చూశారు సారథిగారు..! సజీవంగా పలుకుతున్న పెద్ద కళ్ళు..! ఫ్యాను గాలికి కదులుతాయేమో అన్పించేలా, ఫాలభాగంపై రెండు మూడు కేశాల పాయలు..! పెదవులపై చిరపరిచితంగా భాసిల్లే చిరునవ్వు...! అడుగున వైదేహి అని పొందిగ్గా వ్రాసిన సంతకం...!

స్థాణువై నిలబడిపోయారు సారథి...!

సారథి గారిని ఒక గొంతు పలకరించింది.

'నమస్కారం'... తటాలున వెనుతిరిగారాయన.

'ఈమె! నా భార్య...! వీరు సారథి గారు..! బాగా పేరున్న రచయిత..! వైదేహిని కలవాలని వచ్చారు' – డా. రావు గారు తెల్లగా, 'ఒకప్పుడు ఎంతో అందంగా వెలిగిపోయి వుండొచ్చు' అన్పించే ... ఇప్పుడు కాస్తంత బొద్దుగా వున్న స్త్రీని పరిచయం చేశారు.

'ఊ! అలాగా...! కలిశారా మరి మీ వైదేహీ

**సజీవంగా పలుకుతున్న పెద్ద కళ్ళు..! ఫ్యాను గాలికి కదులుతాయేమో అన్పించేలా, ఫాలభాగంపై రెండు మూడు కేశాల పాయలు..! పెదవులపై చిరపరిచితంగా భాసిల్లే చిరునవ్వు...!**

గారిని..?' అని ఆవిడ అడిగారు సౌమ్యంగా నవ్వుతూ..

చేతిలోని టీ తాగబుద్ధి కాలేదు సారథి గారికి.

'డా. రావ్! ఈ పెయింటింగ్ వైదేహి. గారిదా? వారు వేసిందా?.. అంతా మిస్టరీగా వుంది' అన్నారు. కళ్ళనిండా సందేహం..! కలవరపాటు..?

నిశ్శబ్దంగా చూస్తూ, పైపు వెలిగించుకున్నారు డాక్టర్ రావు గారు... వెలుగుతున్న ఎర్రటి చివర్లనూ... పొగనూ... తేరిపార చూసి, గట్టిగా నిట్టూర్చారు.

'సారథి గారూ..! వైదేహిని కలవాలని ఉంది కదూ..! పదండి.. పరిచయం చేస్తాను..' అని లేచారు. మంత్రం వేసినట్టు ఆయన్ను ఫాలో చేశారు సారథి మెల్లమెల్లగా ఆఖరు గది దగ్గరికెళ్ళి మెల్లగా తలుపులు తోశారు డా. రావ్... కిర్రుమంటూ తలుపులు తెరుచుకున్నాయి... గది అంతా చీకటిగా ఉంది... గోడపై చేత్తో తడిమి స్విచ్ నొక్కారు. వెలుతురు ఫెళ్ళున వెలిగింది. మూసిన కిటికీ దగ్గర ఓ పడక్కుర్చీ... అందులో ఎవరో కూర్చుండీ వున్నారు. సారథి గారు గదంతా తేరిపార చూస్తూ ముందుకు కదిలారు.

గది అంతా అప్పుడే సర్దినంత నీట్‌గా వుంది... హాల్లోకన్నా ఆ గదిలో ఎన్నో రెట్లు పొందిగ్గా అమర్చి వున్నాయి పుస్తకాలు. టేబుల్ మీద రంగుల ట్యూబ్స్, బ్రష్‌లూ చక్కగా అమర్చి వున్నాయి. పక్కనే కాన్వాస్ స్టాండ్‌పై అమర్చి వుంది అసంపూర్ణంగా వున్న అందమైన యువతి... పోలికలన్నీ ఇందాక డ్రాయింగ్ రూంలో పెయింటింగ్‌లో వున్న అమ్మాయి లాగే వున్నాయి... ఏం అర్థం కాలేదు సారథి గారికి.. ప్రశ్నార్థకంగా చూశారు రావ్‌కేసి...!

'అదిగో..! ఆమెనే మీ వైదేహి...!' అన్నారాయన శాంతంగా!

షాక్ మీద షాక్ తిన్నట్టు తుళ్ళిపడ్డారు సారథి గారు.

పడక్కుర్చీలో ఓ యువకుడు కూర్చుండి వున్నాడు. కళ్ళు నిస్తేజంగా ట్రాన్స్‌లో వున్నట్టున్నాయి... అర్థంలేని చూపులు!

'చిన్నూ..! చిన్నూ...!' భుజం మీద చేతులుంచి పలకరించారు డా. రావ్... ఆ యువకుడిలో ఎలాంటి కదలికా లేదు.

'చూడు బాబూ! ఎవరొచ్చారో చూడు...! సారథి గారు..!'


గత 13 సం॥లుగా కస్టమర్ల సేవలో నిమగ్నమై, విశాఖ మహానగర ప్రజాభిమానాన్ని చూరగొన్న ఏకైక సంస్థ "ఆర్.కె.టౌన్‌షిప్ గ్రూపు" అందిస్తున్న మరో ఆణిముత్యం...

"సింహాద్రినగర్"

మడుతూరు జంక్షన్, అచ్యుతాపురం

దీపావళి శుభాకాంక్షలు

ప్రత్యేకతలు

- సువిశాలమైన 40",33" అడుగుల తారు రోడ్లు.
- డ్రైనేజీ సౌకర్యం.
- విద్యుచ్ఛక్తి మరియు ఆహ్లాదకరమైన పార్కులు కలిగియుండుట.
- తక్కువ కాలవ్యవధి కలిగిన వాయిదాలలో ప్లాటును పొందుట.
- విశాఖ మహానగరానికే తలామానికమైన అచ్యుతాపురం దగ్గరలో ప్రారంభం అవుతున్న ఎస్.ఇ.జెడ్., నౌకాదళ శిక్షణా కేంద్రం మరియు ఎన్నో దేశ, విదేశీ పరిశ్రమలకు అలవాలమైన ప్రాంతానికి అతి చేరువలో ఉండుట.
- టూరిజంకు నిలయమైన ముత్యాలమ్మపాలెం బీచ్, మరియు కొండకర్ల ఆవలకు అతి సమీపంగా ఉండుట.
- కాకినాడ, గంగవరం పోర్టులను అనుసంధానిస్తూ, రూపు దిద్దుకుంటున్న నాలుగు లైన్ల బీచ్ రోడ్డుకు అతి చేరువగానుండుట.

RK TOWNSHIP GROUP
A Symbol of Reality

RK TOWNSHIP GROUP
(A Leading Real Estate Promoters in Andhra Pradesh)
# 16-55, Old Gajuwaka, Visakhapatnam-26. Ph : 2514952, 2744007
# 47-10-32, 2nd Floor, Guttikonda Mansions, Dwarakanagar, Visakhapatnam - 16. Ph : 2565416, 2573313.

ఆ యువకుడిలో ఏమాత్రం చైతన్యం ... కదలికా లేదు...

'బాబూ...! ఆయన వైదేహికోసం వచ్చారు..!'

మెల్లగా తలతిప్పి చూశాడు ఆ యువకుడు.

మొహం పీక్కుపోయినట్టు, పాలిపోయినట్టున్నా - కళ వచ్చింది... అంతవరకు నిస్తేజంగా వున్న... నీలి కళ్ళల్లో ఏదో వెలుగు నిండింది..

'... ఉర్దూ, హిందీ సాహిత్యం వైదేహికి నేర్పాలని వచ్చారు..'

'ఆఁ..! ఊఁ' అనేసరికి ఆ యువకుడికి గొంతు పొలమారిందేమో అని కంగారుపడ్డారు సారథి గారు. ఆయన్ను మాట్లాడొద్దని ఇషారా చేస్తూ -

'అవును.. బాబూ! వైదేహికి హిందీ పాటలు నేర్పాలని వచ్చారు'... అన్నారు.

యువకుడి నీలి కళ్ళల్లో వింత కాంతులు వెలిగాయి. మెల్లగా చేతివేళ్ళతో తబలా కొట్టినట్టు కొడుతూ ... ఆడ గొంతుతో ... వైదేహి గొంతుతో మాట్లాడటం ప్రారంభించాడు.

''మై జబ్ భీ అకేలీ హోతీ హూఁ
తుమ్ చుప్ కే సే ఆజాతే హో...
ఔర్ ఝూంక్ కే మేరీ ఆంఖోఁ మే
బీతే దిన్ యాద్ దిలాతే హో!''

అందమైన గొంతు... అంతకన్నా అద్భుతమైన భావం... గుండెను పిండేలా సాహిర్ కలం నుంచి జాలువారిన ఎవర్‌గ్రీన్ కృతి అది.


నోటి మాట రాక నిశ్చేష్టుడై అక్కడే కూలబడ్డారు సారథి గారు. ఆయన షాక్ తిన్నారు. బావుంది! మనం 'కథకులం'.. 'పాఠకులం' కదా?

మన సినిమాల్లో ఆఖరు రీల్లో సస్పెన్స్ నీలినీడలు తొలగిపోతుంటాయి కదా! వైదేహి గురించి విపులంగా వ్రాయాలంటే పేజీలు చాలవు... ఎంత బావుందీ.. బావుందీ! అన్నా మరీ 30 పాటలతో 6 గంటల నిడివి సినిమా తీద్దామంటే ఏ ప్రొడ్యూసరూ, డైరెక్టరూ ఒప్పుకుంటాడనీ! రాజ్‌కపూర్ ఆ ప్రయత్నం చేసి చేతులూ - కాళ్ళూ - పర్సూ కాల్చుకున్నాడుగా...!

''ఎన్‌సిసి నేషనల్ మీట్‌లో చిన్నూకు పరిచయమైంది వైదేహి...! పెయింటింగ్, సంగీతం, సాహిత్యం అంటే ఇద్దరూ పోటీపడి చెవులు కోసుకునేవాళ్ళు... స్నేహం పరిమళించి ప్రణయంలో.. ప్రణయం పెళ్ళిదాకా చేరుకుంది! వాళ్ల కథలో ఇరువైపులా ఏ విలన్లు లేరు. చిన్ను చక్కటి మిమిక్రీ చేసేవాడు. అమ్మాయిలా, ఆడ గొంతుతో చక్కగా పాడేవాడు. చండీగఢ్ నుంచి వస్తుంటే ప్లేన్ యాక్సిడెంట్ అయింది. వైదేహి అక్కడికక్కడే పోయింది. గాయాలతో దాదాపు సంవత్సరంపాటు అచేతనంగా హాస్పిటల్లో గడిపి మా చిన్నూ ఇలా తయారయ్యాడు. మా అదృష్టమో, దురదృష్టమో 'వైల్డ్' కాడు. అప్పుడే కృంగిపోతాడు. అప్పుడే ఉత్సాహంగా చదువుతాడు. అప్పుడే శాంతంగా పెయింటింగ్స్ చేస్తూ వుండిపోతాడు. మా అపార్ట్‌మెంట్ మీదుగా ఫ్లైట్స్ వెళుతుంటాయి. అలా విమానం వెళ్ళిన చప్పుడు వింటూనే టెలిఫోన్ డైరీ తీసి ఎవరెవరికో ఫోన్‌లు చేస్తాడు. ఈ జాడ్యం ఈమధ్యలోనే ప్రారంభమైంది. ఇదివరకుండేది కాదు. ముక్కూమొహం తెలియని వారికి ఫోన్లు చేస్తాడు. అదీ వైదేహిలా ఆడగొంతుతో! మేం ఇది తెలిసి ఫోన్ తీసేశాం. బయట ఎస్‌టిడి నుంచి చేస్తాడు. బూతులుండవు, తిట్లుండవు, అంతా సాహిత్యమే! వైదేహికే వుండేది సాహిత్యం పిచ్చి...! ఈ పిచ్చివాడు సాహిత్యంతో, పాటలతో ఎందరినో ఈ అడ్రస్‌కు రప్పించాడు..! చాలామంది ఇంతదూరం అనవసరంగా పాట్లు పడి వస్తారు. చౌకీదార్‌కు మా స్పష్టమైన నిర్దేశాలున్నాయి... 'వైదేహీ కోసం వస్తే లేదని, తిప్పి పంపాలి అని!'. కొంతమంది గొడవపడ్డారు వైదేహికోసం! మీలా! చిన్నూ జీవించడం లేదు... సారథిగారూ..! వాడిలో వైదేహి జీవిస్తున్నది. మీకు జరిగిన అసౌకర్యానికి నిజంగా చింతిస్తున్నాం...! ఇది టూకీగా వైదేహి కథ... చిన్నూ కథ... టెలిఫోన్‌ల తతంగం సృష్టించిన కథ... ఎవరి తప్పు? దేవుడున్నాడా లేడా అన్న వాదాన్ని మించిన, ఎవ్వరూ నమ్మలేని వాస్తవ కథనం ఇది..! సారథి గారూ! వీలైతే క్షమించండి...''

డా. రావు గారి కళ్ళు వర్షిస్తున్నాయి.

వారి సతీమణి అరచేతిలో తల పెట్టుకుని రోదిస్తున్నది. 'చిన్నూ' ఇవన్నీ ఏమీ పట్టించుకోకుండా కాన్వాస్‌పై బ్రష్‌తో షేడ్స్ వేస్తున్నాడు.




పెదవుల మీద గీతం వుంది...

'ఔరత్ నే జనమ్ దియాఁ మర్దోంకో...
మర్దోనే ఉసే బాజార్ దియా..
జబ్ జీ చాహా మచలా కుచలా...
జబ్ జీ చాహా దుత్కార్ దియా...'

సారథి గారు తల వంచుకొని లేచారు...

తల వంచుకొని కార్లో వెళ్లి కూర్చున్నారు.

కారు స్టార్టయింది... దుమ్ము రేగింది...

అవునూ! సినిమాలో 'దిఎండ్' పడకముందే లేచి, ఏదో చచ్చేపని వున్నట్టు బయటకు తోసుకుంటూ రావడం... రద్దీలో బ్రేక్ మీద మాటిమాటికీ అదిమిపెడ్తూ, త్వరపడటం.. 'మన' అంటే కథకుల, పాఠకుల అలవాటేగా...!

కాని, సారథి గారు చాలా పెద్ద కాలమిస్ట్... రచయిత..!

తెల్లటి కాయితంలా వున్న ఆయన మనస్సుపై ఆయన వ్రాసుకున్నారు... కొన్ని అలవాట్లకు బ్రేక్ వెయ్యాలి...!

'మనస్సా..! పద ఇంటికి...! కిరణ్మయి దగ్గర కాదు... మన అస్సలు సిస్సలు ఇంటికి...'